

4 లో

### జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే

# లక్ష్యం..

- ప్రెస్ అకాడెమీ చైర్మెన్ అల్లం నారాయణ

keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
ఆదివారం 12, ఫిబ్రవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### అందరు క్షమా గుణం

# అలవర్చుకోవాలి

- క్షమించడం అత్యుత్తమ లక్షణం
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి టీ.శ్రీనివాసరావు

(ఖమ్మంటౌన్-కెరటం న్యూస్) :

మానవులంతా కక్షలు కార్పణ్యాలు మాని క్షమా గుణం అలవర్చుకోవాలని, క్షమించడం అనేది అత్యుత్తమ లక్షణమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా.టి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం న్యాయసేవా సదన్లో జాతీయ లోక్ అదాలత్ ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులను పెద్ద మనసుతో క్షమించి రాజీ మార్గంలో ప్రయాణించాలని సూచించారు. సమాజ సుఖ, శాంతులకు రాజీ మర్గమే ఉత్తమమన్నారు. కలహిస్తున్న కక్షిదారుల ముఖాలపై చిరునవ్వు చూడటమే లోక్ అదాలత్ ధ్యేయమని అన్నారు. కలహాలు లేని



సమాజమే అభివృద్ధి చెందుతుందన్నారు. సత్వర న్యాయం అందుబాటులో వున్న సమాజం వున్న దేశం ప్రగతి సాధిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్అదాలత్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చొరవతో 2019 మేనెలలో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో టాటా ప్రాజెక్టు లిమిటెడ్ కంపెనీలో డిప్యూటీ మేనేజర్గా విధులు నిర్వహిస్తున్న గంగుల త్రినాధ్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయన తల్లిదండ్రులు, భార్య ఖమ్మం కోర్టులో భీమా కంపెనీపై కోటి రూపాయలకు కేసు దాఖలు చేశారు. ఇట్టి కేసును జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిపాదించారు. ఇరు పక్షాల వారిని పిలిపించి మిగతా 2లో..



### అమ్మవారి ఆశీస్సులతో దుమ్ముగూడెం మరింత

# అభివృద్ధి చెందాలి

- మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహోత్సవానికి హాజరు
- ఆలయ కమిటీ, బీఆర్ఎస్ నేతల ఘన స్వాగతం
- ఆలయంలో తుమ్మల ప్రత్యేక పూజలు

(దుమ్ముగూడెం-కెరటం న్యూస్) :

ముత్యాలమ్మ వారి ఆశీస్సులతో దుమ్ముగూడెం మండలం ఏజెన్సీ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. దుమ్ముగూడెంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహోత్సవంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్ రెడ్డి కమిటీ సభ్యులు బిఎస్ఆర్ పార్టీ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. మిగతా 2లో..



### రేవంత్ రెడ్డిని కలిసిన

# ఎడవల్లి కృష్ణ..

- కొత్తగూడెంలో యాత్ర చేస్తానని రేవంత్ రెడ్డి ఎడవల్లి కృష్ణకి హామీ

(శామ్-కెరటం ప్రతినిధి):

పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేస్తున్న హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా ఇల్లందులో రేవంత్ రెడ్డిని మిగతా 2లో..

### ఎంపీ నామా నాగేశ్వరరావు చొరవతో

# నిధులు మంజూరు

- 199 ఎస్టీ పంచాయతీలకు సొంత భవనాలు
- ఒక్కో భవనానికి రూ.20లక్షలు ఖర్చు
- కేసీఆర్కు, మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లికి నామ కృతజ్ఞతలు

(ఖమ్మం-కెరటం న్యూస్) :

పార్టీ లోక్ సభ నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు అవిరళ కృషి,



చొరవబ, స్థానిక ఎమ్మెల్యేల సహకారం ఫలితంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 1216 గిరిజన గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి ఎస్టీ.ఎస్.డి.ఎఫ్ (పంచాయతీరాజ్ శాఖ ) పథకం కింద రూ.243.20 కోట్లను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసిందని ఎంపీ నామ శనివారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పరిపాలన పరమైన అనుమతిని కూడామిగతా 2లో..

## అందరు క్షమా గుణం

# అలవర్చుకోవాలి



(మొదటి పేజీ తరువాయి..)

భీమా కంపెనీ వారితో రాజీకి మార్గం కల్పించి కక్షిదారులకు కోటిరూపాయల పరిహారం రాజీ మార్గం ద్వారా అవార్డు జారీ చేశారు. రోడ్డు ప్రమాదం కేసులో ఇంత పెద్ద మొత్తంలో పరిహారం లోక్ అదాలతో లబించడం తెలంగాణా లోనే ఇది ప్రథమం అని భీమా కంపెని న్యాయ వాది తెలిపారు. న్యాయసేవాధికార సంస్థ కార్య దర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మాట్లాడతూ.. గత సంవత్సరం జాతీయ లోక్ అదాలత్లో మొత్తం 62,587 కేసులు పరిష్కారం అవగా ఇందులో 574 సివిల్ కేసులున్నాయన్నారు. బార్ అసోసియోష న్ అధ్యక్షుడు గొల్లపూడి రామారావు మాట్లాడు తూ.. బ్యాంకు మరియు ఇతర ఆర్థిక సంస్థలు కక్షిదారులు పట్ల ఉదారంగా వ్యవహరించాల న్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఆర్.డేనీరూథ్, ఎన్.అమరావతి, కె.ఆశారాణి, పి.మౌనిక, ఎన్.శాంతిసోని, ఆర్. శాంతిలత, న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ అధికారిణి రేణుక రాజ్ కుమార్, యూనియన్ బ్యాంకు డివిజనల్ మేనేజర్, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చొరవతో 2019 మేనెలలో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో టాటా ప్రాజెక్టు లిమిటెడ్ కంపెనీలో డిప్యూటీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న గంగుల త్రినాధ్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయన తల్లిదండ్రులు, భార్య ఖమ్మం కోర్టులో భీమా కంపెనీపై కోటి రూపాయలకు కేసు దాఖలు చేశారు. ఇట్టి కేసును జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిపాదించారు. ఇరు పక్షాల వారిని పిలిపించి భీమా కంపెనీ వారితో రాజీకి మార్గం కల్పించి కక్షిదారులకు కోటిరూపాయల పరిహారం రాజీ మార్గం ద్వారా అవార్డు జారీ చేశారు. రోడ్లు ప్రమాదం కేసులో ఇంత పెద్ద మొత్తంలో పరిహారం లోక్ అదాలతో లబించడం తెలంగాణాలోనే ఇది ప్రథమం అని భీమా కంపెని న్యాయవాది తెలిపారు.

## అమ్మవారి ఆశీస్సులతో దుమ్ముగూడెం మరింత

# అభివృద్ధి చెందాలి

(మొదటి పేజీ తరువాయి..)



అమ్మవారిని దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన శ్రీ సీతాలత అమ్మవారి( శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి) కళ్యాణ మండపాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను మంత్రిగా పనిచేసిన పర్యాయాలలో ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశానని అన్నారు కేసీఆర్ ముఖ్యమంత్రి తాను అడిగిన వెంటనే ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించారని సీతారామ ప్రాజెక్టు ఆవశ్యకతని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తాను తీసుకువెళ్లగా వెంటనే మంజూరు చేసి నిధులు కేటాయించి అనుమతులు ఇచ్చి ప్రారంభించారని ఈ బహుళార్ధక ప్రాజెక్టు నిర్మాణం వల్ల విద్యుత్ ఉత్పత్తితోపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు త్రాగునీరు అందించేందుకు ఎంతో ఉపయోగం జరుగుతుందని లక్షల ఎకరాలు భూమి సస్యశ్యామలం అవుతుందని అన్నారు ప్రగలపల్లి ఎత్తిపోతల పథకం రూపకల్పన పూర్తయిందని త్వరలోనే నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు తెలంగాణ చత్తీస్గఢ్ రాష్ట్రాలను అనుసంధానం చేసే అంతర్రాష్ట్ర రహదారిని తాను మంత్రిగా ఉన్న సమయంలోనే నిర్మించడంతో ఈ ప్రాంతాల్లో రెండు రాష్ట్రాలకు రాకపోకలు సులభతరం అయ్యాయని అన్నారు ముత్యాలమ్మ అమ్మవారి శ్రీ సీతా రామచంద్రుల వారి ఆశీస్సులతోఈ ప్రాంత అభివృద్ధికి ఇకముందు కూడా తన వంతు కృషి అందిస్తానని అన్నారు ఈ సందర్భంగా ఆయన వెంట ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేశ్ రెడ్డితో పాటు సిపిఎం నాయకులు యలమంచి రవికుమార్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మానే రామకృష్ణ రసూల్ యండి అలీ ఖాన్ పెద నల్లబల్లి సర్పంచ్ మట్ట వెంకటేశ్వరరావు (శివాజీ) యశోద రాంబాబు కొత్తూరి సీతారామా రావు వాగే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కార్యక్రమంలో ఎంపీపీ రేసు లక్ష్మి సర్పంచ్ జ్యోతి పాల్గొన్నారు.

## ఏప్రిల్ 5న పది లక్షల మందితో

# కార్మిక కర్షక మహా ప్రదర్శన

**- కార్మిక కర్షక జిల్లా సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు**

(ఖమ్మం-కెరటం న్యూస్) :

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఢిల్లీలో 10 లక్షల మందితో కార్మిక కర్షక మహాప్రదర్శన జరుగుతుందని ఖమ్మం జిల్లా నుంచి వేలాదిమంది రైతు కూలీలు హాజరుకావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు పిలుపునిచ్చారు. ఖమ్మం మంచికంటి హాల్లో తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటి యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్మిక కర్షక జిల్లా సదస్సులో పోతినేని సుదర్శన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనా రాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అధ్యక్షత వహించారు పోతినేని మాట్లాడు తూ కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు కోతభారి గా ఉందన్నారు. -బడ్జెట్లో ఎరువులు సబ్సిడీ ఏభై వేల కోట్ల రూపాయల తగ్గించటం ,వ్యవసాయ పరిశోధనలకు నిధులు కేటాయించకపోవడం, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మూసి వేయాలనే ఆలోచన తో కేంద్ర బడ్జెట్లో లక్ష మాత్రమే కేటాయించారు అని అన్నారు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా పత్తి ధర క్వింటాళ్లకు 12 వేల నిర్ణయించి కొనుగో లు చేయాలి అని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం అనుబంధ రంగాలకు నిధులు కేటాయింపు కోత పెట్టడం ద్వారా రైతులను కార్పొరేట్ కంపెనీల కోసం బలి చేసే విధానాన్ని అనుసరిస్తుంది అన్నారు. ఈ సీజన్లో అధిక వర్షాల వల్ల పత్తి దిగుబడి తగ్గి ధర లేక ఆత్మహత్యలకు పాల్పడుతుంటే మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాల్సిన బాధ్యత నుంచి విస్మరించిందన్నారు

## ఎంపీ నామా నాగేశ్వరరావు చొరవతో

# నిధులు మంజూరు

(మొదటి పేజీ తరువాయి..)

మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు వెలువరించిందని చెప్పారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్, పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో తాను చేసిన ప్రతిపాదనలకు ఈ నిధులు మంజూరైనట్లు నామ తెలిపారు.ఈ సందర్భంగా నామ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు, రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ కు , రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఒక్కో భవనానికి రూ.20 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి మొత్తం 199 ఎస్టీ గ్రామ పంచాతీయలకు నూతన భవనాల నిర్మానానికి నిధులు మంజూరైనట్లు నామ చెప్పారు. ఖమ్మం జిల్లాకు సంబంధించి ఏన్కూరు మండలంలో హిమాంనగర్,మేడపల్లి, మూలపోచారం తదితర 5 ఎస్టీ గ్రామ పంచాతీయలకు ఒక్కోదానికి రూ. 20లక్షల చొప్పున మంజూరైనట్లు తెలిపారు. అదే విధంగా కామేపల్లి మండలంలో జగన్నాధతండా,లాలాయత్ తండా,తదితర నాలుగు పంచాయతీలకు నిధులు మంజూరు కాగా ఖమ్మం రూరల్ లో ఆరెకోడుతండా, కొణిజర్ల మండలంలో నాలుగు, కూసుమంచి ఆరు, నేలకొండపల్లి మండలం తిరుమలాపురం, పెనుబల్లి మండలం సూరయ్య బంజర తండ, రఘునాధపాలెం మండలం బదాయత్ తండ, బావోజీతండ తదితర 16 గ్రామ పంచాతీయలకు నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు.. సింగరేణి మండలంలో 16 గ్రామ పంచాయతీలు, తిరుమలాయపాలెం మండలం ఏడు, ఎర్రుపాలెం మండలం ఖండ్రిక గ్రామానికి నిధులు వచ్చాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి ఆళ్లపల్లి మండలంలో నాలుగు పంచాయతీలకు, అన్నపురెడ్డిపల్లి లో ఒక పంచాయతీ, అశ్వాపురం మండలంలో 5, అశ్వారావుపేట 8, బూర్గంపాడు 3, చంద్రుగొండ రెండు, చుంచుపల్లి 8, దమ్మపేట 6. దుమ్ముగూడెం 3, గుండాల 2, జూలూరుపాడు 5, కరకగూడెం 7, లక్ష్మీదేవిపల్లి 10, మణుగూరు 6, ములకలపల్లి 7, పాల్వంచ 13, పినపాక 10, సుజాతనగర్ 5, టేకులపల్లి 22, ఇల్లెందు మండలంలో ఆరు ఎస్టీ గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఎంపీ నామ వెల్లడించారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన

# ఎడవల్లి కృష్ణ..

(మొదటి పేజీ తరువాయి..)

మర్యాద పూర్వకంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ పుష్ప గుచ్చం అందించి సన్మానించారు. అనంతరం ఎడవల్లి మాట్లాడుతూ హత్ సే హత్ జోడో యాత్ర కొత్తగూడెం నియోజకవర్గంలో చేయాలని కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట ప్రజలు మి రాక కోసం ఎదురు చూస్తున్నారు యాత్ర విజయవంతం చేసే బాధ్యత నాది అని రేవంత్ రెడ్డి కి వివరించారు. దానికి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా యాత్ర కొత్తగూడెం లో కూడా చేస్తానని ఏడవల్లి కృష్ణ కి మాట ఇచ్చారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బిమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు,చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, కొత్తగూడెం బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,పాల్వంచ పట్టణ బీసీ సెల్ అద్యక్షులు చారి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, పైడిపల్లి మనోహర్, బత్తుల వెంకటేశ్వరరావు, సారంగాఫణి, వేమారెడ్డి, ఫైజుద్దిన్, చంద్రగిరి సత్యనారాయణ,వెలెటి వెంకటేశ్వర్లు, కొండ వెంకన్న గౌడ్, జక్కుల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, శనగ లక్ష్మణ్, గడ్డిగుట్ట నరేష్, పక్రొద్దిన్, సలిగంటి శ్రీనివాస్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# డెస్క్ జర్నలిస్టులు.. వర్కింగ్ జర్నలిస్టులే

## ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణ



**ఖమ్మం ప్రతినిధి, కెరటం న్యూస్**

డెస్క్ జర్నలిస్టులు...వర్కింగ్ జర్నలిస్టులేనని, జర్నలిస్టులకు కేటాయించే ఇండ్ల స్థలాల ప్రక్రియలో అర్హులైన డెస్క్ జర్నలిస్టులకు అందుతాయని రాష్ట్ర ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జర్నలిస్టులకు నిర్వహించే శిక్షణ తరగతులలో పాల్గొనేందుకు వెళ్తున్న నేపథ్యంలో శనివారం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, టెంజూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో డెస్క్ జర్నలిస్టులు ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణ, టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. డెస్క్ జర్నలిస్టుల అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాపురం శ్రీనివాస్, బొమ్మగాని వంశీ(పిచ్చయ్య)ల ఆధ్వర్యంలో డెస్క్ జర్నలిస్టులు ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణను కలిసి మెమోరాండం ను అందజేశారు. అనంతరం టీజేఎఫ్ నూతన డెస్క్ జర్నలిస్టుల కమిటీని అల్లం నారాయణ అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణ మాట్లాడుతూ... జనవరి 18న ఖమ్మంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు పక్షం రోజుల్లోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు కు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఇండ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంను రాష్ట్ర మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, తన్నీరు హరీష్ రావులు వేగవంతం చేసి జర్నలిస్టుల కుటుంబాలలో ఆనందాన్ని నింపారని తెలిపారు. రాష్ట్రంలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్లస్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డెస్క్ జర్నలిస్టుల యూనియన్ ఉపాధ్యక్షులు రతన్, అచ్చిరెడ్డి, కోశాధికారి అంజి, టీజేఎఫ్ నాయకులు రాజేంద్రప్రసాద్, యలమందల జగదీష్, ముత్యాల కోటేశ్వరరావు, పి.తిరుపతిరావు బిక్కి గోపి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి అడుగులో అడుగు వేసిన అజ్మీర సురేష్ నాయక్

**శామ్, ఫిబ్రవరి11(కెరటం ప్రతినిధి)**

రాహుల్ గాంధీ చేపట్టి భారత్ జోడోయాత్ర విజయవంతంగా పూర్తి చేసిన స్ఫూర్తితో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన పార్లమెంటరీ నియోజకవర్గం హాత్ సే హాత్ యాత్ర లో పాల్గొని రేవంత్ రెడ్డి ఎన్.ఎస్.యు. ఐ నాయకుడు అజ్మీరా సురేష్ నాయక్ అడుగులో అడుగు వేశారు.



# చింతగుర్తి గ్రామంలో చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ మెంబర్ మహమ్మద్ జావిద్



**ఖమ్మం, కెరటం న్యూస్**

చింతగుర్తి గ్రామం లో ఈరోజు లుర్ధు మాత ఆలయం చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం నగర అధ్యక్షుడు పిసిసిమెంబర్ మహమ్మద్ జావిద్ అనంతరం చర్చిలో ఫాదర్ గార్లు వారికి మేమొంటో భహుకరణ అందజేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం సూరయ్య , భూక్యా వెంకన్న , షేక్ షారుక్ , ఆలస్యం శ్రీనివాసరావు, ఆలస్యం లక్ష్మయ్య, గొడ్ల వెంకన్న, గరపోగు సీతా రాములు, పోనుగోటి సైదులు, ఆల్ల



బుచరావు,మండల నాయకులు బాతుల సుధాకర్ , కొంటేముక్కల నాగేశ్వరరావు , డివిజన్ అధ్యక్షులు దేవత్ శంకర్ నాయక్ , అసబోయిన శ్రీశైలం, సయ్యద్ మహమూద్, వసీం , తది తరులు పాల్గొన్నారు.

# శ్రీ చరిత అవినాష్ దంపతులను ఆశీర్వదించిన బాణోత్ మదన్ లాల్





**ఖమ్మం, కెరటం న్యూస్**

వైరా లో కమ్మ వారి కళ్యాణ మండపం లో జరిగిన లగడపాటి ప్రభాకర్ రావు లక్ష్మీ రాజేశ్వరి దంపతులకు కుమార్తె వివాహ వేడుకలు పాల్గొన్న , కెరటంవైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ నూతన దంపతులైన శ్రీ చరిత అవినాష్ ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో వైరా మున్సిపాలిటీ 5 వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, 11 వార్డు కౌన్సిలర్ దారేల్లా పవిత్ర కుమారి, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, కొత్తా శారద, మేదరమెట్ల శ్రీనివాసరావు, ఏలూరు నరసింహారావు, బోస్, చింతలపూడి వెంకటేశ్వరరావు, నల్లగొండ నాని,మడుపల్లి కృష్ణ, ఏడునోతుల బుచ్చి రామారావు, రాయపూడి రజిని, మిట్టపల్లి శ్రీలక్ష్మి ,వజినేపల్లి సునీత,కాటేపల్లి సౌజన్య,తదితరులు ఉన్నారు.

**కౌన్సిలర్ లతో మాట మంతి**

కమ్మ వారి కళ్యాణ మండపం లో జరిగిన వివాహ వేడుక లో పాల్గొన్నా వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ ను కౌన్సిలర్ లు ఇమ్మడి రామారావు,చల్లాగుండ్ల నాగేశ్వరరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు లతో కొద్ది సేపు మాట్లాడారు.

**ఎంపీ నామ నాగేశ్వరరావు ను కలిసిన మదన్ లాల్**

వైరా లో కమ్మ వారి కళ్యాణ మండపం లో జరిగిన వివాహ వేడుక లో పాల్గొన్నా ఎంపీ నామ నాగేశ్వరరావు ను వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ మర్యాద పూర్వకంగ కలిశారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన ఘటన శనివారం మండలంలోని బోదులబండ గ్రామ మూలమలుపు వద్ద జరిగింది. వివరాల ప్రకారం మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన పిన్నబోయిన నాగేశ్వరరావు, ముజ్జుగూడెం గ్రామానికి చెందిన షేక్ యాకోబుమియా తమ బైక్ పై నేలకొండపల్లి వస్తుండగా బోదులబండ ఊరు బయట మూలమలుపు స్మశాన వాటిక వద్ద టూ వీలర్ అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకుపోయింది.



ఈ ప్రమాదంలో బైక్ ప ఉన్న ఇరువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 లో ఖమ్మం తరలించారు.

# పిహెచ్‌సికి కుర్చీల వితరణ

## సామాజిక సేవలో పిఎస్ఆర్ ట్రస్ట్ పరిశ పుల్లయ్య

**ఖమ్మం, కెరటం న్యూస్ :**

సామాజిక సేవకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ అంకితమై పని చేస్తుందని ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య తేలిపారు సామాజికంగా సేవలు చేయడమే కాకుండా సేవలు అందించే వారికి ట్రస్ట్ దన్నుగా నిలుస్తుందన్నారు. శనివారం స్థానిక బైపాస్ రోడ్డులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (మామిళ్లగూడెం)కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా పరిశ పుల్లయ్య మాట్లాడుతూ విద్య సామాజిక అభివృద్ధికి ట్రస్ట్ కృషి చేస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు విధాలుగా ఆరోగ్య పరమైన సేవలను అందిస్తున్నారని సేవలు అందించిన సిబ్బంది అభినందనీయులన్నారు. వైద్యో నారాయణో హరి అన్నట్లుగా అనేక మంది ప్రాణాలను కాపాడుతున్న వైద్య సంస్థలకు సహకారం అందించే అవకాశం రావడం ఎంతో సంతోషదాయకమన్నారు. మున్ముందు కూడా మరిన్ని సేవలను ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ, అరసం జిల్లా బాధ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, మాజీ ఎంపిపి యర్రా బాబు, సిబ్బంది డాక్టర్ నాగమణి, డాక్టర్ హరినాథబాబు, సంధ్యారాణి, లక్ష్మీ, శ్రావణి, పద్మ, రాజేశ్వరి, హేమలత, చంద్రమణి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే లక్ష్యం

## మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ



**శ్యామ్, ఫిబ్రవరి 11,కెరటం న్యూస్**

పాత్రికేయుల శిక్షణ, సంక్షేమం కోసం మీడియా అకాడమీ కృషి చేస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. శనివారం సింగరేణి మహిళా కళాశాలలో మీడియా అకాడమీ ద్వారా రెండు రోజుల పాటు నిర్వహించనున్న పాత్రికేయుల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం ప్రత్యేకమైన వృత్తి అని నిలబడి ముందుకు సాగాలని చెప్పారు. పాత్రికేయులకు ఇలాంటి శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వస్తున్న అనేక మార్పుల కారణంగా పాత్రికేయులు ఆలోచన చేయాల్సి ఉన్నదని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాలు ద్వారా పాత్రికేయులు విధి నిర్వహణలో మరింత నైపుణ్యాన్ని సాధించాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్రావు గారు పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారని చెప్పారు. పాత్రికేయుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు కేటాయించిందని చెప్పారు. కేటాయించిన విధంగా ఇప్పటి వరకు 42 కోట్లు మంజూరు చేసారని వాటిలో ఇప్పటి వరకు 17 కోట్ల రూపాయలు పాత్రికేయుల సంక్షేమానికి వినియోగించినట్లు చెప్పారు.



ఇంకనూ 58 కోట్లు మంజూరు కావాల్సి ఉందని, విడతలు వారిగా మంజూరు కానున్నట్లు చెప్పారు. మంజూరు చేసిన నిధుల మూలధనం నుండి పాత్రికేయుల సంక్షేమానికి వినియోగించినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 490 పైగా పాత్రికేయుల కుటుంబాలకు మీడియా అకాడమీ ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక సాయం మంజూరుతో పాటు, ప్రతి నెలా 3 వేల రూపాయలు పింఛను, చదువుకునే పిల్లలకు వేయి రూపాయలు ఉపకార వేతనాలు మంజూరు చేసినట్లు చెప్పారు. కరోనా కష్టకాలంలో 5 వేల మంది పాత్రికేయులకు 7 కోట్ల రూపాయలు సాయం అందించినట్లు చెప్పారు. కరోనా వంటి బయానక పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం పాత్రికేయులను ఆదుకున్నదని ఇదంతా ప్రభుత్వం గుర్తించడం వల్ల సాధ్యమైనట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీ కార్డులు ద్వారా ఈ ఆరేండ్ల కాలంలో 33 కోట్ల రూపాయల విలువైన వైద్య సేవలు పాత్రికేయులు వినియోగించుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి గారు ఖమ్మం వచ్చిన సందర్భంలో పాత్రికేయులకు ఇండ్లస్థలాలు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఖమ్మంలో ఇంటి స్థలాలు పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని, రానున్న అతికొద్ది రోజుల్లో అన్ని జిల్లాలలో పాత్రికేయులకు ఇంటిస్థలాలు మంజూరు అవుతాయని ఆయన చెప్పారు. కొత్తగూడెంలో కూడా 15 ఎకరాల్లో ఇంటి స్థలాలు ఇవ్వడానికి గుర్తించారని చెప్పారు. ఆధునిక జర్మలిజంపై పాత్రికేయులకు సమగ్రమైన అవగాహన అవసరమని చెప్పారు. పాత 10 జిల్లాలలో 8 వేల మందికి శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. నూతన జిల్లాలు ఏర్పాటు తదుపరి అన్ని జిల్లాలలో ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు మీడియా అకాడమీ ద్వారా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పాత్రికేయంలో వేగం పెరిగిందని, మారుతున్న పరిస్థితులకు అనుగుణం గా పాత్రికేయులకు శిక్షణ తప్పనిసరి అని చెప్పారు. నాణ్యమైన వార్తలు ప్రజలకు చేరవేయడంలో శిక్షణా కార్యక్రమాలు బాగా ఉపయోగపడతాయని చెప్పారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సమాజానికి మనం వార్తలను అందించాలని చెప్పారు. అనుభవంతో పాటు వృత్తిలో నైపుణ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మారుతున్న పాత్రికేయంలో పోటీతత్వంతో వాస్తవాలను ప్రజలకు తెలియచేయడంలో ముందుండాలని చెప్పారు.

తెలంగాణ పోరాటంలో ఉధృతంగా పాల్గొన్నారని, అస్తిత్వంతో పోరాడారని, అనేక శక్తులతో కలిసి నడిచామని, ఉద్యమ సమయంలో ఇది కాదనలే సత్యమని చెప్పారు. చైతన్యాన్ని ప్రదర్శించింది పాత్రికేయులేనని చెప్పారు. అనంతరం సోషల్ మీడియా ధోరణులు అనే అంశంపై టైమ్స్ ఆఫ్ ఇండియా ఎడిటర్ సుధాకర్ రెడ్డి, గ్రామీణ వార్తలు అనే అంశంపై సీనియర్ పాత్రికేయులు రమణారావులు పాత్రికేయులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కొత్తగూడెం మున్సిపల్ ఛైర్మన్ కాపు సీతాలక్ష్మి, టియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి మారుతిసాగర్, సీనియర్ పాత్రికేయులు యోగానంద్, విష్ణువర్ధన్, టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాసరావు, ఖమ్మం అధ్యక్షులు ఆదినారాయణ, వట్టికొండ రవి, సీహెచ్ నరసింహారావు, చంద్ర నరసింహారావు, షఫి, బాలయోగి, అకాడమీ మేనేజర్ వెంకటేశ్, ఓఎస్డీ రహమాన్, వనజ, జిల్లాలోని వివిధ మండలాల నుండి













వచ్చిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేసిన మీడియా అకాడమీ ఛైర్మన్ కు డిపిఆర్ శ్రీనివాస్ మొక్కను బహుకరించి శాలువాతో గనంగా సత్కరించారు.

# వైద్య సిబ్బందికి ప్లేడేలు కల్పించాలి

**శామ్, ఫిబ్రవరి11(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రుద్రంపూర్ డిస్పెన్సరీలో పనిచేస్తున్నటువంటి వైద్య సిబ్బంది అందరూ కలిసి తమకు ప్లేడేలు కల్పించేవిధంగా యజమాన్యంతో మాట్లాడాలని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు వినతి పత్రం ఇచ్చినారు. వారు మాట్లాడుతూ అత్యవసర సర్వీసుల విభాగాలలో ముఖ్యమైన వైద్య విభాగంలో పనిచేస్తున్న తమకు ప్లేడే లు కల్పించకపోవడం శోచనీయమని, కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ లో పనిచేస్తున్న వారికి, అలాగే సత్తుపల్లి డిస్పెన్సరీలో పనిచేస్తున్న వారికి ప్లేడేలు కల్పిస్తూ తమకు ఇవ్వకపోవడం వివక్ష చూపించడమే అని అన్నారు. కరోన సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి సింగరేణి కార్మికుల కోసం, ప్రజల కోసం సేవలు చేసిన తమను గుర్తించి ప్లేడేలు కల్పించేలా జిఎం తో మాట్లాడాలని రజాక్ ను కోరడం జరిగింది. రజాక్ సానుకూలంగా స్పందిస్తూ డిస్పెన్సరీ సిబ్బంది అందరికోసం జిఎం తో మాట్లాడి ప్లేడే లు కల్పించేలా కృషి చేస్తానని, మరియు కొత్తగూడెం ఏరియా కార్మికులు ఉద్యోగుల సౌకర్యార్థం రుద్రంపూర్ డిస్పెన్సరీలో మూడు షిఫ్ట్ లలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చూడడానికి జిఎం దృష్టికి తీసుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ డి.గోవర్ధన, టీ.ఆర్.వి కృపామని, పి.వి.భద్రం, హరినాథ్, నవీన్, యస్.కె ముక్తార్ అహ్మద్, బి.రమేష్, విజయ లక్ష్మి, యస్ కె నస్రీన్, సుల్తానా, యాదమ్మ, నరసింహ, కవిరాజు, రమేశ్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదసు ను జయప్రదం చేయండి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో శనివారం అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో డాక్టర్ కె.వి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథుగా డాఎం చీమ శ్రీనివాస్ పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదసు పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు .12-03-2023 ఆదివారం మ? 1.00 గం?ల - సా? 6.00 గం వరకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదసు జరుగుతుందని తెలిపారు . కావున తొలిదశ , మలిదశ ఉద్యమకారులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని వెంటనే ఏర్పాటు చేసి 10 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి , ప్రభుత్వ సంక్షేమ పథకాలలో 20% తెలంగాణ ఉద్యమకారులకు కేటాయించాలి , నామినేటేడ్ పదవులలో ఉద్యమకారులకి ప్రాధాన్యత కల్పించాలి , ఉద్యమకారులకి పెన్షన్, ఉచిత బస్సు మరియు ట్రైను పాసులను అలాగే ఆరోగ్య కార్డులను 300 గజాల ఇంటి స్థలాన్ని వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి



గౌరవించాలి, అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి , ప్రభుత్వ ఉద్యోగాలలో విద్యార్థి ఉద్యమకారులకి కోట కేటాయించాలి ఇలాంటి పలు అంశాలపై ఈ సదస్సు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి రంగారావు, పాలకుర్తి కృష్ణ, నరసయ్య , రైస్ అన్వర్, మంచికంటి నరేష్, నెల్లూరి అచ్యుత రావు, కాసాని నాగేశ్వరావు, పగడాల నరేందర్, అబ్బాస్, అమరగాని శ్రీను, బుక్య రాంబాబు, బచ్చుల పద్మాచారి, మందడపు శంకర్ రావు, అసిఫ్, బురాన్, రవిచంద్ర చౌహన్, దాసరి శీను, నాగుల్ మిరా, బుక్య శ్రీనివాస్ నాయక్, బెజ్జంకి ప్రభాకర చారి, పెరుగు వెంకటరమణ యాదవ్, పాల్లెపు సోమరాజు, అబ్దుల్ రెహమాన్, ఉపేంద్ర నాయక్, కొమ్ము ప్రసాద్, సలీం, వీరన్న నాయక్, రవి గౌడ్, దోడ్డ శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల నాగరాజు , చెరుకుపల్లి నాగేశ్వరరావు , అడపా ప్రవీణ్, కాసిం ఖాన్, కొట్టే సుధాకర్, గోపే నాగేశ్వరావు, లాలయ్య, రవీందర్, వీరాస్వామి, శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు. కొత్తగూడెం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ గా మసూద్ ఎన్నికయ్యారు.

# ఖమ్మం నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రఘునాథపాలెం మండలంలోని చెర్వుకొమ్ముతండా, వేపకుంట్ల, చింతగుర్తి గ్రామాలను సందర్శిచారు. చెర్వుకొమ్ముతండాలో గుగులోత్ భీముడి కుటుంబాన్ని పరామర్శించారు. వేపకుంట్లలో నేలాల ప్రసాద్ కుమారుని వివాహం ఇటీవల కాగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుక్కల సంగయ్య దంపతులు ఇటీవల వివాహం చేసుకోగా ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. కంటిపుడి వరదానం, పగిళ్ళ సుభద్ర కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. చింతగుర్తిలో లుర్థు మాతా నూతన దేవాలయ ప్రతిష్ఠ మహొూత్సంలో పాల్గొ న్నారు. అదే విధంగా పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయాలను అందజేశారు. ఖమ్మం నగరంలోని గొల్లగూడెం తదితర ప్రాంతాల్లో జరిగిన పలు వివాహాది శుభకార్యక్రమాల్లో పాల్గొని కొత్తజంటలను ఆశీర్వదించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ మలీదు జగన్, వడ్డెబోయిన శ్రీనివాసరావు, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, బోడా శ్రావణ్ కుమార్, ధరావత్ రామ్మూర్తి నాయక్, గుర్రం సత్యనారాయణ, తాళ్ళూరి రాము, అరివికట్ల సుధీర్, ఎస్.కె. ఆరీఫ్, మూడు చిన్నా నాయక్, తమ్మిన్ని నాగేశ్వరరావు, తోట ప్రసాద్, కొంగర జ్యోతిర్మయి, బాలాజీ, సత్యనారాయణ, నాగేశ్వరరావు, ధరావత్ సుధాకర్, కొత్త కొమరయ్య, కేలోతు దేవ్సింగ్, జగ్గయ్య, పరికపల్లి శ్రీను, భూక్యా నర్సింహారావు, గుగులోత్ తులిష్యానాయక్, గుగులోత్ లక్ష్మణ్, ఆంబోతు వీరూ ఉన్నారు.









## 15 నుండి చర్లలో సమ్మక్క సార్లమ్మ గ్రాండ్ ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 11 దుమ్ముగూడెం:**

కొర్సా వెంకటేశ్వర్లు(కె వి )బి ఈ సివిల్ ఇంజనేయర్ గారి ఆధ్వర్యంలో చర్ల దుమ్ముగూడెం మండలాల స్థాయి సమ్మక్క సారలమ్మ ఓపెన్ గ్రాండ్ వాలీబాల్ టోర్నమెంటుని ఫిబ్రవరి 15 16 16 తేదీలలో చర్లలో నిర్వహించనున్నట్లు క్రీడా నిర్వాహకులు తెలిపారు ఈ క్రీడలలో గెలుపొందిన ప్రథమ విజేతకి రూ 20116 /-లు , ద్వితీయ విజేతకి రూ 15116/-లు , తృతీయ విజేతకి 10116/- లు నగదు బహుమతి అందజేయనున్నట్టు తెలిపారు ఈ టోర్నమెంట్లో పాల్గొనదలిచిన క్రీడాకారులు రూ 300 ఎంట్రీ ఫీజు చెల్లించి పాల్గొవాలని ఒక టీంలో ఆడే క్రీడాకారులు ఒకే గ్రామపంచాయతీకి చెందిన వారై ఉండాలని వాలీబాల్ టీం క్రీడాకారుల పేర్లను ఆయా గ్రామ పచాయతీల సర్పంచుల కార్యదర్శుల తో ధ్రువీకరించి సంబంధిత పత్రాన్ని నిర్వాహక కమిటీకి అందజేయాలని క్రీడాకారులు తమ ఆధార్ కార్డును తప్పనిసరి తీసుకురావాలని తెలిపారు ఈ టోర్నమెంట్లో పాల్గొన దలచిన వాలీబాల్ టీమ్స్ ఈనెల 14వ తేదీ లోపు తమ ఎంట్రీలను సోయ సుధాకర్ 9640505507,నూపా. నాగేశ్వరరావు 7032776294, పాండ్రు హేమ సుందర్ 9951365529,సోంది మల్లు దొర 9346 733088,మోడెం విజయరామ్ 9949276875, నంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని కోరారు ఈ టోర్నమెంట్ ప్రచారంలో భాగంగా శనివారం సోంది మల్లు దొర నేతృత్వంలో దుమ్ముగూడెం చర్ల మండలాల క్రీడాకారులను కలుసుకొని కరపతనాలను పంపిణీ చేస్తూ ఆసక్తి గల క్రీడాకారులు ఈ టోర్నమెంటులో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో కుర్స మహేష్ పూనెం చంటి నాగరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారి ఆరో రోజు జాతరలో గరగల ఊరేగింపు

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 11 దుమ్ముగూడెం:**

శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి గ్రామ దేవత 22వ జాతర మహొూత్సవముల లలో ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా రెండవ గరగల ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది పురుషులు మహిళల వేషధారణలో గరగలను తలకెత్తుకుని దుమ్మగూడెం గ్రామంలో ఇంటింటికి తిరిగి పూజలు అందుకున్నారు గరగలు తమ ఇంటి ముందుకి రాగా సాక్షాత్తు అమ్మవారి తమ ఇంటి ముందుకు వచ్చారని భావించే గ్రామస్తులు భక్తులు బిందెడు నీళ్లతో పాదాలు కడిగి బొట్లు పెట్టి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసి హారతులు ఇచ్చారు డప్పు వాద్యాలు మేళ తాళాలతో కోలహాలంగా గరగల ఊరేగింపు కార్యక్రమం కొనసాగింది ఆరో రోజు అలంకరణలో భాగంగా ఉదయం అలంకరణ హైదరాబాద్ నగరానికి చెందిన బండి సూర్యచంద్రరావు సంయుక్త దంపతులు వారి కుటుంబ సభ్యులు మధ్యాహ్నం అలంకరణలో దుమ్ముగూడెం గ్రామానికి చెందిన శ్రీ తాటిపూడి రామస్వామి అనసూర్య దంపతులు వారి కుటుంబ సభ్యులు సాయంత్రం అలంకరణలో భాగంగా దుమ్ముగూడెం మండలం బుర్ర వేముల గ్రామానికి చెందిన వారా శ్రీనివాసరెడ్డి వెంకటలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించారు మండల నలుమూలల నుండే కాక ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ఇతర రాష్ట్రాల నుండి వందలాది భక్తులు శనివారం అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం రాత్రి ప్రేమ్ కుమార్ ఆర్ట్స్ టీవీ సినీ ఆర్టిస్ట్ లతో సూపర్ డూపర్స్ కార్యక్రమాన్ని నిర్వహించగా వేలాదిమంది ఈ కార్యక్రమం తిలకించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దుమ్ముగూడెం ఎస్ఐలు రవికుమార్ కేశవులు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బిఎస్ఆర్ పార్టీని ఇంటింటికి విస్తరింప చేయాలి

### మాజీ ఎమ్మెల్సీ బాలసాని

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 11 దుమ్ముగూడెం:**



బిఎస్ఆర్ పార్టీని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను మండలంలో గ్రామ గ్రామాన ఇంటింటికి విస్తరింప చేయాలని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ టిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను కోరారు శనివారం దుమ్ముగూడెంలో రేగుబల్లి గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ కాలువ పూర్ణయ్య కుమారుడు కిరణ్, జోష్నా ల వివాహ వేడుకలకు హాజరైన ఆయన దంపతులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఆయనను కలిసిన బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధుల మండల నాయకత్వం కార్యకర్తలతో కొద్దిసేపు ముచ్చటించిన ఆయన మండలంలో పార్టీ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని అన్నారు ఈ వివాహ వేడుకలలో ఆయనతోపాటు , డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం,నూగురు మార్కెట్ కమిటీ చైర్మన్ బొదబోయిన బుచ్చయ్య, హాజరు కాగా మండలానికి చెందిన జడ్పీటీసీ తెల్లం సీతమ్మ,ఎంపీపీ రేసు లక్ష్మి, దుమ్ముగూడెం, భద్రాచలం మండల బి ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులు అన్నే సత్యనారాయణ మూర్తి, అరికెలా తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కణితి రాముడు,నాయకులు ఎం పి టి సి లు సోడి తిరుపతిరావు తెల్లం భీమరాజు మడకం రామారావు సర్పంచులు తెల్లం రామకృష్ణ భూక్యా చందు తునికి కామేశ్వరరావు,అధికార బల్ల రాంబాబు, ఎమ్ డి జానీపాషా,సొసైటీ డైరెక్టర్ బొల్లి వెంకట్రావు, దామెర్ల శ్రీనివాసరావు, కెల్లా శేఖర్, మోతుకూరి శ్రీకాంత్,మైనారిటీ సెల్ ఎస్ కె ఖాదర్ పాషా, కొమ్ము రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## కోపూరి అనసూర్యమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన నాయకులు

**ఖమ్మం,కెరటం న్యూస్ ఫిబ్రవరి 11.**



ఖమ్మం నగర బురహాన్ పురం నివాసి కి.శే కోపూరి సత్యనారాయణ (ఈర్లాల్ సత్యనారాయణ ) సతీమణి కోపూరి అనసూర్యమ్మ (90) శనివారం సాయంత్రం 6 గంటలకు మరణించారు. వారి పార్థివదేహాన్ని పలువురు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో టి.ఆర్.ఎస్ నగర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ జక్కుల లక్ష్మయ్య, బుడిగం వీరయ్య, జక్కుల వెంకటరమణ, నరేందర్, మాధారపు హరినాథ్,లింగం సూరి(సతీష్ ),షేక్.ఇక్బాల్, యనమందల వెంకటేశ్వర్లు, ఆమె కుమారులు కోపూరి వెంకట్ బాబు, కోపూరి గిరి, విలేసాగరం సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రావెళ్ళ భవనంలో నెల నెల వైద్య శిబిరం

### నిర్వాహకులు ఏటుకూరి రామారావు

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

నేడు స్థానిక సిపిఎం కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో నెల నెల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ఏటుకూరి రామారావు తెలిపారు. శనివారం స్థానిక రావెళ్ల భవనంలో వైద్య శిబిరం వివరాలను స్థానిక విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్య చికిత్సలను అందించడంతోపాటు వంద రూపాయలకే మందులను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మారుతున్న జీవనశైలి వలన నేడు అనేకమంది బీపీ షుగర్ వ్యాధులకు గురవుతున్నారన్నారు. ప్రతి వంద మందిలో 25 మంది ఈ వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. 30 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులకు బిపి షుగర్ వ్యాధులు సంక్రమిస్తున్నాయని అన్నారు. వీటి మందుల కొరకు నెలకు ?1000 నుండి 2000 వరకు ఖర్చు వస్తుండడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని సామాన్య ప్రజానీకానికి ఈ ఖర్చులు భరించడం భారంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో సమాజమే దేవాలయంగా ప్రజలే దేవుళ్ళుగా భావించి సామాజిక సేవా భావంతో నిరంతరం రాజకీయాలకతీతంగా పేదల, బాధితుల పక్షాన తన జీవితాంతం కృషి చేసిన అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ పేరుతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రతినెల రెండవ ఆదివారం నిర్వహించడం జరుగుతుందని ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన డాక్టర్లు పాల్గొని రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. నెలకు సరిపడా బిపి షుగర్ మందులను కేవలం 100 రూపాయలకే అందిస్తారని తెలిపారు. ఇతర వ్యాధులకు కూడా వైద్య సేవలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరాన్ని నేలకొండపల్లి మండలంలోని ప్రజలతోపాటు చుట్టూ ప్రక్కల మండలాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండి (జనరల్ మెడిసిన్) డాక్టర్ కే ధర్మేంద్ర (ఎంబిబిఎస్) వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ సమావేశంలో వైద్య శిబిరం నిర్వాహకులు కె.వి రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.